అందరిపై భగవంతుడి అనుగ్రహం ఉండాలి

- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహాయజ్ఞంలో ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ అర్బన్ , మే 21 : జిల్లా కేంద్రంలోని ఎర్ర సత్యం చౌరస్తాలోని హనుమాన్ ఆలయంలో మంగళవారం హయగ్రీవ, ధన్వంతరీ, భూవరహ, సుదర్శన, లక్ష్మీనర్సింహ ఇష్టయజ్ఞ సహిత సాముహిక షష్టిపూర్తి మహోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమానికి మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మనందరిపై ఆ భగవంతుని అనుగ్రహం ఎల్లప్పుడూ ఉండాలన్నారు. లోక కల్యాణార్థం పలుకూరి తిరుమలాచార్యాస్వామి చేపట్టిన ఈ మహత్తర యజ్ఞం చాలా విశేషమైనదని ఆయన వివరించారు. కార్యక్రమంలో వినోద్‌కుమార్, సత్తూర్ చంద్రకుమార్‌గౌడ్, సీజే బెనహర్, శ్రీనివాస్‌రెడ్డి, పద్మావతమ్మ తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీతోనే దేశంలో ఐటీ పరుగులు

- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



మక్తల్‌లో రాజీవ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్‌టౌన్/ మహబూబ్‌నగర్ అర్బన్ / మహ్మదాబాద్, మే 21 : రాజీవ్‌గాంధీ వల్లే దేశంలో ఐటీ రంగం దూసుకుపోతున్నదని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. రాజీవ్‌గాంధీ వర్ధంతిని కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

మహబూబ్‌నగర్‌లో..

మంగళవారం జిల్లా కేంద్రంలోని డీసీసీ కార్యాలయంలో రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్, మున్సిపల్‌చైర్మన్ ఆనంద్‌గౌడ్, వైస్‌చైర్మన్ షబ్బీర్, సిరాజ్ ఖాద్రీ, సురేందర్ రెడ్డి, బెనహర్ పాల్గొన్నారు.

మహ్మదాబాద్‌లో రాజీవ్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీఏసీసీఎస్ మాజీచైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ చెన్నయ్య, శాంతాబాయి పాల్గొన్నారు.

నవాబ్‌పేటలో..

నవాబ్‌పేట, మే 21 : మండల కేంద్రం బస్టాండ్ చౌరస్తాలో రాజీవ్‌గాంధీ వర్ధంతిని కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు బంగ్లారవి, హమీద్, మల్లేష్‌యాదవ్, కోట్ల రాజేష్, పుట్టి అంజయ్య, తిరుపతయ్య, శ్రీను పాల్గొన్నారు.

లోక్‌అదాలత్‌నుస ద్వినియోగంచేసు కోవాలి

నారాయణపేట, మే 21 : జూన్ 8వ తేదీన నారాయణపేట, కోస్గి కోర్టుల్లో నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని డీఎస్పీ లింగయ్య మంగళవారం ప్రకటనలో తెలిపారు. యాక్సిడెంట్, పరస్పర దాడులు, వివాహ బంధానికి సంబంధించి, చిన్న చిన్న దొంగతనాలు, డ్రంక్‌అండ్‌డ్రైవ్ ఇతర రాజీ పడదగిన కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చున్నారు. ఫిర్యాదుదారుడు, నేరస్తులు ఆధార్‌కార్డుతో సంబంధిత ప్రదేశానికి హాజరుకావాలని సూచించారు.

Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.73 of 2024
Between
SHRIRAM RAGHAVENDRA CHITS Br.Mahabubnagar. ... Disputant
And
K. Prasad and others ...Opponents
NOTICE
To
1. K. Prasad S/o K. Ratnaiah Chary, aged 56 years, Occ: Jeweler Business, R/o H.No.4-3-13, Ramnagar Of Mahabubnagar town & Dist.
2. N. Eshwar Chandra Bhoopal S/o N. Rama Rao, aged 53 years, Occ: Contraction Materials Business, R/o H.No.1-6-67/A3, Station Road, Mahabubnagar town & Dist., ..**Opponent No.1, 2**

Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No.7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on **25-05-2024** at **11-30 A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.
"By the order of the Arbitrator"
Mahabubnagar
S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.162 of 2024
Between
SHRIRAM RAGHAVENDRA CHITS Br.Mahabubnagar. ... Disputant
And
A. Srinivasulu and others ...Opponents
NOTICE
To
1. A. Srinivasulu S/o Chennaiah, aged 47 years, Occ: Police Constable No.1586, C/o Central Crime Police Station at Mahabubnagar town & Dist., R/o H.No.2-40/1, Allipoor (V), Dharmapoor post, Mahabubnagar town & Dist.,
2. M.D. Rasheed S/o Nazeer Mohd Khan, aged 55 years, Occ: Head Constable No.1613, O/o Central Crime Police Station at Mahabubnagar town & Dist. R/o H.No.10-23/2/B, Shasab Gutta, Mahabubnagar town & Dist.,
3. M. Niranjan S/o M. Buggannai, aged 51 years, Occ: Police Constable No.1925, O/o DCRB, S.P Office at Mahabubnagar town & Dist. R/o H.No. 9-12, Pallem (V), Bijinepally (M), Nagarkurnool.
4. P. Prasanth Kumar S/o P. Chinna Caleb, aged 46 years, Occ: Police Constable No.1351, O/o DCRB, S.P. Office at Mahabubnagar town & Dist., H.No.7-5-206/A/1, Laxminagar Colony, Mahabubnagar town & Dist. ..**Opponents 1 to 4**

Claim for Recovery of Rs.3,48,885/- (Rupees Three lakhs Forty Eight thousand Eight hundred Eighty Five only)

Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No.7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on **25-05-2024** at **11-30A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.
"By the order of the Arbitrator"
Mahabubnagar
S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా గోద చిన్న అంజనేయులు తండ్రి గోద రాములు నివాసం ఇం.నం. 2-5 బోయపల్లి రూరల్, మహబూబ్‌నగర్ జిల్లా గారు గృహంపై రుణ నిమిత్తము మహబూబ్‌నగర్ జిల్లా, బోయపల్లి గ్రామము, మండలము మరియు జిల్లా మహబూబ్‌నగర్ బోయపల్లి గ్రామము శివారులో గల భూమి సర్వే నంబరు 498లో ఓపెన్ ప్లాటులో కింద్రగేలలో నిర్మించిన ఇంటి నెంబరు 17-2-5/1, మొత్తము వైశాల్యము 213.00 చదరపు గజములు ఇంటిని AU Small Finance bank Ltd. మహబూబ్‌నగర్ బ్రాంచ్‌కి తనఖా పెట్టుటకు దరఖాస్తు సమర్పించియున్నారు. గోద చిన్న అంజనేయులు తండ్రి గోద రాములు రిజిస్టర్ దస్తావేజు నెం. 2706/2024 ద్వారా మహబూబ్‌నగర్ రిజిస్టర్ కార్యాలయములో రిజిస్టర్ కాబడినది. కావున తనఖా పెడుతున్న ప్రాపర్టీ పై గాని లేదా పై లోను వ్యవహారమునకు సంబంధించి గాని ఎవరికైనా అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్న యెడల వ్రాతపూర్వక ఆధారాలతో (7) రోజులలో క్రింద చిరునామాలో గల వారికి లేదా AU Small Finance bank Ltd. మహబూబ్‌నగర్ బ్రాంచ్ గారికి తెలియజేయగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి సదరు లోను మంజూరు విషయంలో AU Small Finance bank Ltd. మహబూబ్‌నగర్ బ్రాంచ్ వారు ప్రొసీడ్ కాగలరు.
Sd/- **G.M. RAVI PRAKASH,** Advocate
H.No. 1-4-33/L2, Radhakrishna Colony, 2nd Railway Gate, Gadwal - 509125, Jogulamba Gadwal District.
Cell: 9966182979

PUBLIC NOTICE
Date: 21-05-2024
It is informed to the public in general that LIC Housing Finance Ltd, Jadcherla Branch has entrusted filed No. 7001290001072 of Sri.Vulkundhakar Mahesh, S/o Nageshwar ji to me for legal opinion. In the documents produced there is certified copy of one link documents i.e. Sale Deeds bearing No. 3765/2004, Dated: 17-12-2004 executed by Sri. Venkata Lakshma Reddy in favour of in favour of Sri. U. Ramulu with respect to all that All that Plot No. 113, admeasuring 200 Sq.Yds or 167 Sq.Mts. situated in Sy.No. 197 & 204 of Balanagar Village and Gramapanchayat, Balanagar Mandal, Mahabubnagar District under SRO Jadcharla. And bounded by North: Plot No.112, South: 30' Wide Road East : Plot No. 111, West : 30' Wide Road. Upon enquiry it has been informed that the original has been lost.
The general Public is hereby cautioned not to deal with the person/persons who are in illegal possession of the documents. If any person/ persons entering into any transaction with respect to the above-mentioned property basing on the lost document shall be doing so at their risk and such transactions shall not be honoured.
If the above document is found the same may be returned to the address given below with in 15 days from the publication of this notice.
If anyone has any claim/interest/dispute over the said property, the same may be reported to the undersigned within 15 days from the publication of the notice, failing which no further claim over the said property will be entertained.
T.N. HARIPRIYA Advocate
Counsel for LICHFL HYA 0006
#2-17-76/2/46, Raghavendranagar Colony, Opp. Survey of India, Uppal Rd, Hyderabad. 500039. (M): 9848219788

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. Ph: 8977639662 / 8977639663.
NT-327722-All
ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

రైతులు ఇబ్బంది పడకుండా చూడాలి

- ఇంటర్మీడియట్ విద్యాకమిషనర్, స్పెషల్ ఆఫీసర్ శృతిఓజా
- కలెక్టర్ రవినాయక్‌తో కలిసి అధికారులతో సమీక్షా సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న ఉమ్మడి జిల్లా ప్రత్యేకాధికారి శృతిఓజా, కలెక్టర్ రవినాయక్

మహబూబ్‌నగర్ అర్బన్, మే 21 : కొనుగోలు కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులు ఇబ్బందులు పడకుండా సకాలంలో డబ్బులు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం మహబూబ్‌నగర్ కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ రవినాయక్, సంబంధితశాఖల అధికారుల సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని వసతులు, ధాన్యం నిలువ, రావల్సిన ధాన్యం, మిల్లుల వద్ద ధాన్యం అన్‌లోడ్ చేసుకునేందుకు ఎంత సమయం పడుతుందని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలను సంబంధిత శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే సమస్యలు పరిష్కరించాలని, రైతులకు ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎప్పటికప్పుడు ధాన్యం వివరాలు ఆన్‌లైన్ చేస్తూ రైతులకు సత్వరమే డబ్బులు అందేలా చూడాలన్నారు. వర్షం కారణంగా ధాన్యం తడవకుండా టార్పాలిన్‌లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఈ నెలాఖరులోగా ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేసి మిల్లులకు తరలించాలన్నారు.

191 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాం : కలెక్టర్

మహబూబ్‌నగర్ జిల్లాలో ఇప్పటివరకు 191 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని, ధాన్యాన్ని బట్టి మండలాల వారీగా ఐకేపీ ద్వారా 12, పీఏసీసీఎస్ నుంచి 11కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో 3,534 మంది రైతుల నుంచి 19,052 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ.33.45 కోట్లు చెల్లించినట్లు వెల్లడించారు. అనంతరం స్పెషల్ ఆఫీసర్ శృతిఓజా మిడ్జిల్ మండలం రాణిపేట, మన్ననూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు, డీఆర్‌డీవో నర్సింహులు, పౌరసరఫరాల అధికారి శ్రీనివాస్, పౌరసరఫరాల సంస్థ మేనేజర్ ప్రవీణ్, డీసీవో పద్మ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన అధికారులు

మిడ్జిల్, మే 21 : రైతుల నుంచి ప్రతి గింజను కొనుగోలు చేస్తామని ఎవరూ అధైర్యపడొద్దని ఉమ్మడి జిల్లా ప్రత్యేకాధికారి శృతిఓజా అన్నారు. మంగళవారం మండలంలోని రాణిపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అధికారులతో కలిసి పరిశీలించి రైతులతో మాట్లాడారు. ధాన్యం కొనుగోలు, రవాణా, ల్యాబ్ ఎంట్రీపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు, డీఎస్‌వో శ్రీనివాసులు, డీఎం ప్రవీణ్ ఉన్నారు.

ధాన్యం సేకరణను వేగవంతం చేయాలి

నారాయణపేట టౌన్, మే 21 : ధాన్యం సేకరణను వేగవంతం చేసి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని జిల్లా ప్రత్యేక అధికారి శృతిఓజా అన్నారు. మంగళవారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ, సివిల్‌సప్లై, గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. ధాన్యం కొనుగోళ్లు ఇంకా ఎన్ని రోజులు జరుగుతాయి, రైతుల వద్ద ఉన్న ధాన్యం నిల్వలు, కొనుగోలు కేంద్రాల ద్వారా ఎంతమేరకు ధాన్యం లక్ష్యం ఎంతవరకు పూర్తి చేశారని వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ నెలాఖరు వరకు కేంద్రాలను కొనసాగించి ధాన్యం సేకరణను వేగవంతం చేయాలని ఆదేశించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, డీఎం దేవదాస్, డీఆర్డీవో రాజేశ్వరీ, డీఎస్‌వో సుదర్శన్ పాల్గొన్నారు.

బాల్యవివాహాలను అరికట్టాలి

- నారాయణపేట కలెక్టర్ శ్రీహర్ష

ఊట్కూర్ స్కూల్ యూనిఫాంనుప రిశీలిస్తున్నకలె క్టర్ శ్రీహర్ష

నారాయణపేట టౌన్, మే 21 : జిల్లాలో బాల్యవివాహాలను అరికట్టి బాల్యవివాహాల రహిత జిల్లాగా త యారు చేసేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ శ్రీహర్ష ఆదేశించారు. మంగళవారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో బేటీ పడావో.. బేటీ బచావో, బచ్ పన్ బచావో ఆందోళన్, బాల్యవివాహాల నిర్మూలన తదితర అంశాలపై సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లాలో బాల్యవివాహాలు జరిగే మండలాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో బాల్యవివాహాల నిర్మూలన కోసం ప్రత్యేక శిక్షణ నిర్వహించాలన్నారు. సమావేశం లో డీడబ్ల్యూవో నరసింహారావు, డీ ఈవో అబ్దుల్‌గని, జీసీడీవో పద్మానళిని, సీడీపీవోలు పాల్గొన్నారు.

స్కూల్ యూనిఫామ్స్‌ను పరిశీలన

ఊట్కూర్, మే 21: మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో కొనసాగుతున్న మహిళా స్వశక్తి స్కూల్ యూనిఫాం స్టిచింగ్ సెంటర్‌ను మంగళవారం కలెక్టర్ కోయ శ్రీహర్ష పరిశీలించారు. మహిళా టైలర్లు చేస్తున్న క్లాత్ కటింగ్, యూనిఫాం స్టిచింగ్‌ను తనిఖీ చేశారు. ఒక్కరోజుకు ఎన్ని జతల స్కూల్ యూనిఫామ్స్ కుడుతున్నారు, యూనిఫాం తయారీపై టైలర్లను అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో మొత్తం 20మంది మహిళా టైలర్లు స్వయంఉపాధి పొందడంతో వారు కుడుతున్న యూ నిఫాంలను ఎక్కడ నిల్వ చేస్తున్నారని ఆరా తీశారు. ఏపీఎం నిర్మల పర్యవేక్షణలో కొనసాగుతున్న యూనిఫాం స్టిచింగ్ పనులపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట డీఆర్డీవో రాజేశ్వరి, అడిషనల్ డీఆర్డీవో అంజయ్య, ఏపీఎం నిర్మల తదితరులు ఉన్నారు.

'అమ్మఆదర్శ' పనులు త్వరగా పూర్తిచేయాలి

- అలసత్వం వహించే పాఠశాలల వివరాలివ్వాలి
- అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్

లింగంపల్లి ఉన్నత పాఠశాల పనులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్

నవాబ్‌పేట, మే 21 : తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను సత్వరమే పూర్తి చేసేలా మండల స్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ సూచించారు. మండలంలోని లింగంపల్లి ఉన్నత పాఠశాలలో చేపడుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను మంగళవారం అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో చేపడుతున్న పనులను స్థానిక అధికారులను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ఈ నెల చివరి నాటికి అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పూర్తి చేయాలని కోరారు. గతంలో సూచించిన మాదిరిగానే ప్రతి పాఠశాలలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలన్నారు. పనుల విషయంలో ఎవరైనా అలసత్వం వహిస్తే అట్టి పాఠశాలల హెచ్‌ఎంల వివరాలు తమకు అందజేయాలని ఎంపీడీవో శ్రీనివాస్‌కు సూచించారు. పనులు పూర్తి చేసిన వారికి వెంటనే డబ్బులు వారి ఖాతాల్లో జమ చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ఆయనవెంట ఎంపీడీవో శ్రీనివాస్, జీహెచ్ వెంకట్‌రెడ్డి, ఏఈ జేకే నాయక్, సీఆర్పీ జనార్దన్ ఉన్నారు.

భూత్పూర్‌లో..

భూత్పూర్, మే 21 : అమ్మ ఆదర్శ పాఠశాల పథకానికి ఎంపికైన పాఠశాలల్లో పనులను త్వరితగతిన పనులు పూర్తి చేయాలని మున్సిపాలిటీ కమిషనర్ సు రేందర్‌రెడ్డి కోరారు. మంగళవారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో మహిళా సంఘాలతో ప్రత్యేక స మావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలల్లో ప్రాధాన్యక్రమంలో పనులను పూర్తి చేయాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాల కల్పన చేయాలని ఇందుకోసం ప్రభుత్వ నిధులను విడుదల చేసినట్లు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో 12 పాఠశాలలను ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ప్రారంభం నాటికి పూర్తిస్థాయిలో పనులు చేయించాలని, ఇందుకు అవసరమైన ఏర్పాట్లను చేసి, పనులు పూర్తిచేయాలని కోరారు. పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటానని తెలిపారు. కార్యక్రమంలో ఏఈ పుష్ప, మహిళా సం ఘాల, వార్డు ఆఫీసర్లు, అధ్యక్షురాలు పాల్గొన్నారు.

రాధికఆత్మహత్యపై డీఎస్పీ విచారణ

మూసాపేట(అడ్డాకుల), మే 21 : మండల కేంద్రంలోని ఎస్సీకాలనీకి చెందిన రాధిక ఆత్మహత్యపై మంగళవారం డీఎస్పీ వెంకటేశ్వర్లు విచారణ చేపట్టారు. వివరాల్లోకి వెళ్తే.. అడ్డాకులకు చెందిన సులేమాన్ కుమార్తె రాధిక గతనెల 18 వ తేదీన ఇంట్లో ఎవరులేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన విషయం విధితమే. ఆత్మహత్య చే సుకునే ముందు లైవ్ వీడియో తీసుకున్నట్లు, ఆ వివరాలతో అడ్డాకుల పోలీస్‌స్టేషన్ ఫిర్యాదు చేశారు. కేసు విచారణ కోసం డీఎస్పీ వెంకటేశ్వర్లు బా ధితుల ఇంటికెళ్లి తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు, స్థానికలతో మాట్లాడి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా వారి తల్లిదండ్రులు మాట్లాడుతూ తిమ్మాయిపల్లికి చెందిన రాకేష్ ప్రేమ పేరుతో మాయమాటలు చెప్పి మోసం చేసినట్లు చేశాడన్నారు. రెండ్లేండ్లక్రితమే రాకేష్‌కే ఇచ్చి వివాహం చేశా రు. కొంతకాలంగా రాకేష్ వరకట్నం కావాలని వేధించేవాడని చెప్పారు. దీంతో మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నదన్నారు. మృతికి కార ణమైన రాకేష్‌కు చట్టపరమైన తీసుకోవాలని డీఎస్పీని వేడుకున్నారు. డీఎస్పీ మాట్లాడుతూ పూర్తిస్థాయి లో విచారణ చేసి చర్యలు తీసుకుంటామన్నారు.

పట్టుదలగా రాణిస్తే విజయం తథ్యం

- జిల్లా క్రికెట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్
- ముగిసిన క్రికెట్ సమ్మర్ కోచింగ్ క్యాంప్

కార్యక్రమంలో మాట్లాడుతున్నజి ల్లా క్రికెట్ అసోసియేషన్‌స భ్యులు

జడ్చర్లటౌన్, మే 21 : క్రీడాకారులు పట్టుదలగా రాణిస్తే క్రీడల్లో విజయం సాధించటం తథ్యమని ఉమ్మడి జిల్లా క్రికెట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ అన్నారు. జడ్చర్లలోని మినీ స్టేడియంలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సౌజన్యంతో జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మర్ కోచింగ్ క్యాంప్ మంగళవారం ముగిసింది. ఈ సందర్భంగా ని ర్వహించిన కార్యక్రమంలో ఆ యన మాట్లాడుతూ ప్రతి విద్యా ర్థి చదువుతోపాటు క్రీడలపై ఆస క్తి పెంచుకోవాలన్నారు. గ్రామీ ణ క్రీడాకారులు క్రీడల్లో ప్రావీణ్యత సంపాదించుకునేందుకు వేసవి శిబిరాలు ఎంతో ఉపయోగపడ్తాయన్నారు. మొదటిసారిగా హెచ్‌సీఏ సౌజన్యంతో జడ్చర్లలో ఉచిత వేసవి క్రికెట్ శిక్షణ శిబిరం నిర్వహించటం సంతోషకరమన్నారు. అనంతరం సమ్మర్ కోచింగ్ క్యాంప్‌లో శిక్షణ పొందిన 150మంది విద్యార్థులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో క్రికె ట్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు సురేశ్‌కుమార్, పీఈటీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ య్య, జడ్చర్ల లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు దత్తుకుమార్, జడ్చర్ల క్రికెట్ అకాడమీ ప్రతినిధులు రాంరెడ్డి, రాఘవేందర్, మొయిన్, ముజీబ్, మహేశ్, లక్ష్మీనారాయణ, సూరి తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో రేణుక ఎల్లమ్మ కల్యాణం

రేణుక ఎల్లమ్మ పూజావేడు కలో పాల్గొన్న భక్తులు

మూసాపేట, మే 21 : మండలంలోని జానంపేటలో మంగళవారం రేణుక ఎల్లమ్మ కల్యాణ వేడుకను అత్యంత భక్తిశద్ధల తో నిర్వహించారు. మూడు రోజులుగా గొల్ల, కురుమ యాదవులంతా కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచే అమ్మవారికి ఉపవాస దీక్షలతో కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించారు. అమ్మవారికి పూజారులు నిర్వహించిన పుసుపు(బండారు)ను వారందరిపై చల్లుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ వేడుకను 5 లేదా 11 ఏండ్లకు ఒకసారి పూర్వపు సాంప్రదాయ పద్ధతులతోనే నిర్వహించుకుంటున్నట్లు వారు చెప్పుకొచ్చారు.

ధన్వాడలో కల్లు అమ్మకాలు బంద్

ధన్వాడ, మే 21 : ధన్వాడలోని కల్లు దుకాణానికి లైసెన్స్ లేకపోవడంతో ఎక్సైజ్ అధికారులు కల్లు విక్రయాలు బంద్ చేయించారు. దీంతో మూడు రోజుల నుంచి కల్లు అమ్మకాలు నిలిచిపోవడంతో మద్యం ప్రియులు కల్లుకోసం కంసాన్‌పల్లి, కొల్లంపల్లి, లింగంపల్లి, మందిపల్లి గ్రామాల నుంచి కల్లు తెచ్చుకుంటున్నారు. మండలకేంద్రంలో కల్లు విక్రయాలు బంద్ కావడంతో ఆయా గ్రామాల్లో కల్లు విక్రయదారులు సీసా కల్లుకు రూ.22నుంచి రూ.25వరకు పెంచి విక్రయిస్తున్నారు.

విద్యుత్‌షాక్‌తో పశువులు మృతి

జడ్చర్లటౌన్, మే 21 : మండలంలోని శిఖర్‌గాన్‌పల్లిలో విద్యుదాఘాతంతో నాలుగు పశువులు మృతి చెందాయి. సోమవారం రాత్రి ఈదురుగాలులు, వర్షానికి విద్యుత్ స్తంభంపడి తీగలు పొలంలో పడ్డాయి. మంగళవారం అదేగ్రామానికి చెందిన మధు అనే రైతుకు చెందిన నాలుగు పశువులు పొలం నుంచి వెళ్తున్న క్రమంలో విద్యుత్ తీగలు తగిలి అక్కడికక్కడే మృతి చెందాయి. దాదాపు రూ.5లక్షల నష్టం వాటిలిందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు కోరారు.

మందిపల్లిలో కేబుల్ చోరీ

ధన్వాడ, మే 21 : మందిపల్లిలో రైతులకు సంబంధించిన కేబుల్స్‌ను అపహరించారు. సోమవారం రాత్రి దామోదర్‌రెడ్డి, అనంతరెడ్డి, తిమ్మయ్య, రాములు, నాగరాజు, నందియానాయక్‌కు చెందిన మోటర్ కేబుల్స్‌ను గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

విద్యార్థులను ప్రోత్సహించాలి : కలెక్టర్

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, మే 21: ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించాలని కలెక్టర్ జి.రవినాయక్ అన్నారు. మంగళవారం కలెక్టర్ బంగ్లాలో నిర్వహించిన కార్యక్రమంలో రెడ్‌క్రాస్ విద్యానిధి సహకారంతో గాంధీ, కాకతీయ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ తృతీయ సంవత్సరం చదువుతున్న సీ గోపిక, ఎం హరితకు ఒక్కొక్కరికీ రూ.లక్ష చెక్కులను కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2021 నీట్‌లో ఉత్తమ ర్యాంక్ సాధించి పేదరికం కారణంగా ఎంబీబీఎస్‌ను అభ్యసించలేని పరిస్థితుల్లో రెడ్‌క్రాస విద్యానిధి ఏర్పాటు చేసి దాని ద్వారా ప్రతి సంవత్సరం ఆ విద్యార్థినులకు ఆర్థికసాయం అందజేయడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్ డా.శామ్యూల్, కోశాధికారి ఎస్ జగపతిరావు తదితరులు పాల్గొన్నారు.

బీసీ డిక్లరేషన్ తర్వాతే..స్థ